## అంతర్ జిల్లా దొంగల

# ముఠా అరెస్ట్




**అమలాపురం.ఫిబ్రవరి 4. నవభూమి** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్ జిల్లా దొంగల ముఠా ను పోలీసులు అరెస్టు చేసారు.గత నెలలో రాజోలు లో జరిగిన దొంగతనం కేసును ఛ్చేదించి 40లక్షల రూపాయల విలువ చేసే బంగారు నగలు ను 5925 గ్రాముల వెండివస్తువులను స్వాధీనపరుచుకున్నారు. అమలాపురం ఎస్ పి కార్యాలయంలో అరెస్టు చేసిన వారిని మంగళవారం మీడియా ముందు ప్రవేశ పెట్టి ఎస్ పి బి కృష్ణారావు పూర్తి వివరాలు తెలిపారు. రాజోలు గ్రామం సత్తిరాజు వీధిలో కాపురం ఉంటున్న గేలి బాపన్న గుప్తా తన కుటుంబ సభ్యులతో గత నెల 20 వ తేదీన అన్నవరం ఓం శాంతి సమావేశాలు కు వెళ్లి 24 వతేదీన తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగుల గొట్టి దాదాపు 65 సవర్ల బంగారం ఆరు కేజీలు వెండి వస్తువులు అపహరించబడ్డాయన్నారు. వారిచ్చిన పిర్యాదు ఆదారంగా కేసు నమోద చేసి రాజోలు సి ఐ టి వి నరేష్ దర్యాప్తు చేపట్టారన్నారు. దర్యాప్తు లో క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ క్రైమ్ పార్టీ లు నేరం జరిగిన స్థలాన్ని చుట్టు ప్రక్కల సాంకేతిక ఆదారాలు సేకరించామన్నారు. అదే కోణంలో పాత నేరస్థులను క్రైమ్ సస్పెక్ట్ షీట్ ఆదారంగా పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన గుబ్బల భాస్కర్ ను గుర్తించి అతని సహచరుడు కొత్తపల్లి నరేష్ ను అదుపు లోనికి తీసుకుని విచారించామన్నారు. నిందుతులు పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం పాలకొల్లు పాలకోడేరు పెనుమంట్ర రావులపాలెం రాజోలు రాజమహేంద్రవరం పోలీసు స్టేషన్ ల పరిధిలో పలు చోరీలకు పాల్పడ్డారని నిందితులు అంగీకరించిన మీదట చోరీ అయిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామని వీరిని కోర్టులో ప్రవేశ పెడుతున్నట్టు ఎస్ పి బి కృష్ణారావు తెలిపారు. ఈ కేసు చేధించిన కొత్తపేట డి ఎస్ పి సుంకర మురళి మోహన్ ఆధ్వర్యంలో రాజోలు సిఐ టి వి నరేష్ కుమార్ ఎస్ ఐ బి రాజేష్ హెచ్ సి రామ్ కుమార్ కె వెంకట రమణ బి ఎస్ ఎన్ రెడ్డి లకు రివార్డ్ అందజే సినట్టు వివరించ

## దళితుల భూములు ఆక్రమించుకున్న వారిపై

# చర్యలు తీసుకోవాలి

- జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య

**బాపట్ల - నవభూమి:** బాపట్ల నియోజకవర్గంలో దళితుల భూములను ఆక్రమించుకన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య తెలిపారు. బాపట్లలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్రె కోటయ్య మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ విలేకర్ల సమావేశంలో నియోజకవర్గంలో ఎవరైనా భూదందా వారి చేతిలో మోసపోతే నా దృష్టికి తీసుకు వస్తే తోడుగా ఉంటానని అభయ హస్తం ఇవ్వటం సంతోషకరం అన్నారు.పడమర బాపట్లలో దళితులకు ఇచ్చిన 100 ఎకరాల భూములను బడాబాబుల చేతిలో ఉన్నాయన్నారు. సర్వే నెంబర్లు 1389-2%ూ3,1389-2ూ4,1389-2ూ3,1389-2ూ%4 కేస్ నెంబర్ :%=. ఐఅం చీశీ. 1196/37/2011/జు3



1196/39/2011/జు%3 సర్వే నెంబర్ల ఆధారంగా వెంటనే విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారిపైన నియోజకవర్గంలో అక్రమ కట్టడాలు కట్టిన వారిపై విచారణ జరిపించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర్ల వినయ్ రాజు పాల్గొన్నారు.




## నారా చంద్రబాబు స్థలం కేసులో

# ముద్దాయిలు అరెస్ట్

- వివరాలు వెల్లడిరచిన డీఎస్పీ రామాంజనేయులు



**బాపట్ల - నవభూమి:** తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం నారా చంద్రబాబునాయుడుకు రిజిస్ట్రేషన్ చేసిన స్థలాన్ని నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన ఘటనలో ముద్దాయిలను బాపట్ల పట్టణ పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపారు. బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిరచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాసకాలనీలో సర్వే నంబర్ 969-1లో తొమ్మిదిన్నర సెంట్ల స్థలంలో టీడీపీ కార్యాలయం నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ అభిమాని మువ్వా సుబ్బారావు తనయుడు హరీష్ విరాళంగా నారా చంద్రబాబునాయుడు పేరుతో 2000వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అయితే 2010వ సంవత్సరంలో ఆ భూమిని బాపట్ల పట్టణం వెంగళవిహార్‌కు చెందిన మార్పు నిర్మలదేవి ఆమె కుమారుడు మార్పు సతీష్‌కు నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంలో అప్పటి తహశీల్దారు సత్యన్నారాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కొంతకాలం తరువాత మరలా నకిలీ పత్రాలను ఒరిజినల్ పత్రాలుగా చూపించి పలు దఫాలుగా ఏడు సార్లు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నకిలీ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసిన 9 మందిని గుర్తించామన్నారు. వీరిలో కారుమూరి సత్యవేదం, బుడ్డి శ్రీనివాసరావు, నక్కల శ్రీనివాసులు, నక్కల లలిత, కోట శివారెడ్డి, ఉప్పాల కోటేశ్వరరావు, నక్కల సత్తార్‌రెడ్డి, నందనం నరసింహరావులను అరెస్టు చేశామన్నారు. ముద్దాయిల వద్ద ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా భూములు స్వాధీనం చేసుకుంటే చర్యలు తప్పవని స్థలం విషయాల్లో ఎవరైన భయపెడుతుంటే పోలీసులను సంప్రదించాలని విచారించి న్యాయం చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును రెండు రోజుల వ్యవధిలోనే పూర్తిస్థాయిలో విచారించి ముద్దాయిలను అరెస్ట్ చేసిన పట్టణ సీఐ ఆర్.రాంబాబును ఎస్పీ తుషార్‌డూడి, డీఎస్పీ వీరాంజనేయులు అభినందించారు. మీడియా సమావేశంలో పట్టణ ఎస్సైలు విజయ్‌కుమార్, చంద్రావతి,సిబ్బంది ఉన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

# నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభం

# శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజవర్గం ఉండడం అదృష్టంగా భావిస్తున్నా..

## ఘనంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

## ప్రారంభమైన ఘనంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 68వ వార్షికోత్సవ వేడుకలు







**దెందులూరు. ఫిబ్రవరి 4 నవభూమి** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజకవర్గంలో ఉండడం తన పూర్వజన సుకృతంగా భావిస్తున్నానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో అమ్మవారి ఉత్సవాలను దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తో కలిసి ఉత్సవాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయపద్ధంగా వేద పండితులైన పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొన్నారు

# అచ్చమ్మ పేరంటాల్లమ్మ తల్లిని దర్శించుకున్న డిపిఆర్

**దెందులూరు ఫిబ్రవరి 4 నవభూమి** జిల్లాలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దెందులూరు డ్రైవర్ అసోసియేషన్ నాయకులు దెందులూరు గ్రామానికి చెందిన ప్రముఖులు ధరణికోట పోతురాజు డి పి ఆర్ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని ఉండాలని డ్రైవర్లు ఆరోగ్యంగా సంతోషంగా తన కుటుంబ సభ్యులతో గడపాలని అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని కోరుకున్నానని డిపిఆర్ తెలిపారు



## సీజనల్ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి వాటిపట్ల ప్రజలకు

# విస్తృత అవగాహన కలిగించాలి

**దెందులూరు ఫిబ్రవరి 4 నవభూమి** ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సీజనల్ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి వాటిపట్ల ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని అప్పుడే ప్రజలను వ్యాధులు భారీ పడకుండా కొంతవరకు రక్షించగలమని జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ సూచించారు. స్థానిక దెందులూరు మండలం పోతునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా డే కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు పట్ల ప్రజలకు వివరించాలని ఎక్కువగా పళ్ళ ఫు ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరాలు తరచూ సంభవిస్తాయని డెంగ్యూ జ్వరాలు మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరిగే ఎడీస్ రకం దోమ కుట్టడం వల్ల మనకు సంక్రమిస్తాయని ఇది వైరస్ వలన ఈ జ్వరం సంభవిస్తాయని దో మకాటు ఎవరికి కనిపించదని కానీ దాని కాటు ప్రమాదకరమని సూచించారు వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలను డ్రమ్ములు మంచినీటి తొట్టెలు, నీళ్ల



ట్యాంకులు, మూతలు లేని నూతులు ఫ్రిజ్ వెనుక బాక్సు ఎయిర్ కూలర్ రుబ్రోళ్లు, గ్రైండర్స్, పూల కుండీలు, టైర్లు,వాడేసిన కొబ్బరి బొండాలు, ఫ్లవర్ వాసులు, పల్లపు నీటి నిల్వ ప్రాంతాలు తదిత ప్రాంతాల్లో డెంగ్యూ కారక దోమ పెరుగుతుంది కాబట్టి ప్రజలు వారానికి ఒకటి లేక రెండు సార్లు నీటి నిల్వ ప్రాంతాలు కడుగుకొని ఆరబెట్టి మూతలు పెట్టుకోవాలని సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని,దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వేసుకోవాలని, డెంగు జ్వరాలు సాధారణ వైరల్ జ్వరం అయినప్పటికీ అశ్రద్ధ అయితే ప్రాణాపాయమని సూచించారు అనంతరం ఎన్ సీడీ. సీడి సర్వే పట్ల సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు పిహెచ్ అరుంధతి, హెల్త్ సూపర్వైజర్ సత్యవతి హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ యుగేష్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

# నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభం

◆ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్






**అనంతపురం, ఫిబ్రవరి 04 నవభూమి** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డివై కుల్లయ్యప్ప నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రం దాతల నుండి నేత్రాలను సేకరించి అంధులకు కాంతిని అందించడానికి సహాయపడుతుంది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ %ు% మేజిస్ట్రేట్, ఐ ఆర్ సి ఎస్అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ వినోద్ కుమార్.ముఖ్య అతిథిగా హాజరై నేత్ర స్వీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవి కుమార్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.మాణిక్యరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డా. హేమలత, జిల్లా అంధత్వ నివారణ సంస్థ డా. సైదన్న, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్ కాపు భారతీ, డా. జగన్ మోహన్ (డిప్యూటీ మెడికల్ డైరెక్టర్), ఐఆర్సిఎస్ అనంతపురం వైస్ ఛైర్మన్ డా.లక్ష్మణ ప్రసాద్, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు డా.జనార్ధన్ రెడ్డి, ఆలంబన జనార్ధన్, ట్రెజెరర్ మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, రెడ్ క్రాస్ ఐ ఎంట్రీ కమిటీ సభ్యులు చంద్రకాంత్ నాయుడు, డా.తిరుపతి నాయుడు, డా.భాను కిరణ్, లయన్స్ క్లబ్ ప్రతినిధి విరూపాక్ష రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధి భవాని కుమార్, బేగం ,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ నేత్ర వైద్యులు డా.అక్బర్ సాహెబ్, డా. వెంకట రామిరెడ్డి, డా.బాయపు రెడ్డి, డా.సిద్ధన్న పాల్గొన్నారు. అదనంగా, ఎస్ఎస్బిఎన్ ఎన్సిసి, ఎస్వీ డిగ్రీ కాలేజ్, నర్సింగ్ కాలేజీల విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ శరవేగంగా దూసుకుపోతోందని, ఇప్పటికే మెంబర్షిప్ ,సిఎస్ఆర్ కార్యక్రమములలో రాష్ట్రంలోనే ముందు వున్నామన్నారు. ఇక కంటి దాన అంగీకార పత్రముల సేకరణలో కూడా మన రెడ్ క్రాస్ రాష్ట్రంలోనే ముందుండాలని, కొంతకాలం క్రితం రెడ్ క్రాస్ చేపట్టిన కంటి అవగాహన ర్యాలీలోనే తన కుటుంబం మొత్తం ఈ కంటి దాన అంగీకార పత్రములు సమర్పించామని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద యెత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదేవిధముగా ప్రస్తుతం కేవలం కార్నియా సేకరణకు పరిమితమైన ఈ రెడ్ క్రాస్ కంటి కేంద్రం అతి త్వరలోనే పూర్తి స్థాయి కంటి మార్పిడి చికిత్స చేయగలిగే కేంద్రంగా కావాలని, తద్వారా జిల్లాలో సేకరించిన కార్నియా జిల్లావారికి ఉపయోగపడుతుందని, దానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్ కాపు భారతీ, డా.లక్ష్మణ్ ప్రసాద్, డా.జగన్ మోహన్ , ఇతర ప్రముఖులు నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "ఒక్కొక్కరు తమ కన్నులను దానం చేయడం ద్వారా అంధులకు వెలుగును అందించవచ్చు" అని వారు పేర్కొన్నారు. ఈ నేత్ర స్వీకరణ కేంద్రం వల్ల అనేక మంది అంధులకు కాంతిని ప్రసాదించగలమని హర్షం వ్యక్తం చేశారు.

# గాలాయగూడెంలో మహా అద్భుతం

### శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి శివాలయంలో శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు చూసేందుకు బారు తీరిన భక్తులు






**దెందులూరు ఫిబ్రవరి 4 నవభూమి** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అద్భుతం ఆవిష్కరించింది. 30 సంవత్సరాల ఒక్కసారి జరిగే అద్భుతం మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంలో చోటుచేసుకుంది. శ్రీ నాగ భీమ లింగేశ్వర స్వామి అర్చకులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో ఉన్న శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సూర్యకిరణాలు శివలింగాన్ని తాకాయి. ఈ మహా అద్భుతాన్ని దైవ సంకల్పాన్ని అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాలు ప్రారంభం రోజునే జరగటం అమ్మవారి దీవెనలు లభించాలని భక్తులు అంటున్నారు. ఈ విషయం అంతట వ్యాపించడంతో వివిధ ప్రాంతాలకు తెలియడంతో భక్తులు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుంచి ఈ మహా అద్భుతాన్ని తిలకించేందుకు వచ్చి శివలింగాన్ని దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే బివి చొరవతో అభివృద్ధి పనులు: కదిరికోట శాలెమ్

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 04 నవభూమి :** ఎమ్మిగనూరు పట్టణ ఎస్సీ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న రోడ్డును మంగళవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి చొరవతో రోడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలెమ్ మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం లో ఎమ్మిగనూరు పట్టణంలో ఏ దశలో కూడా అభివృద్ధి జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చొరవతోనే ఎస్సీ కాలనీ మరింత అభివృద్ధి జరుగుతుందని టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట శాలెమ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడో వ వార్డు ఇన్చార్జి అంబేద్కర్, సూర్యనారాయణ రాజు, మున్సిపల్ సిబ్బంది సచివాల సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ప్రజల సమస్యల పరిష్కారమే

# మనందరి అజెండా

- గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య రానీయొద్దు
- ఆమడగూరు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోదాం.
- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి






**అనంతపురం జనవరి 04 నవభూమి** ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి అజెండా ఒక్కటేనని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన ఆమడగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు .సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మండల ప్రజలు డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ఏ గ్రామంలో కూడా త్రాగు నీటి సమస్య రాకుండా స్థానిక సర్పంచ్ లు ,సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్,రోడ్లు, డ్రైనేజీ పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా ప్రజల సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వారిని వాటిని పరిష్కారం చూపకుండా అదే పనిగా త్రిప్పుకోవద్దని హెచ్చరించారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల నైట్ వాచ్ మెన్లు సమస్య పరిష్కరించాలని ఎంఈఓ జిలాన్ భాష కు సూచించారు. అమడ గూరు హైస్కూల్ కు ప్రహరీ గోడ మంజూరు చేయాలని సర్పంచ్ షబ్బీర్ ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారికి అవసరమైన తగిన మందులు నిల్వ ఉంచుకోవాలని ఆముదుగూరు ఎస్సీ కాలనీలో చెత్త కుప్పలు ఎక్కువగా ఉన్నాయని వాటిని తొలగించాలని ఎంపిటిసి అదేప్ప ,సర్పంచ్ షబ్బీర్ కోరారు .అదేవిధంగా రోడ్లపై ఎక్కడికక్కడ చికెన్ వ్యర్థాలు పడేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. చికెన్ వ్యర్థాలు ఎక్కడంటే ఎక్కడ పడకుండా చూడాలని మండల ఈవో ఆర్ డి నసిమాకు సూచించారు. మండలంలో ఇల్లు లేని పేదలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ల సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేని కోరారు. తక్షణం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు తగినన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈ చంద్రానాయక్ కు ఎమ్మెల్యే సూచించారు. రైతులకు విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు కావాలని ఎక్కువ మంది కోరుతున్నారని అయితే విద్యుత్ కండక్టర్లు,కేబుల్ వైర్ల కొరత ఎక్కువగా ఉందని విద్యుత్ ఏ ఈ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారం కోసం ఒక అధికారులతో మాట్లాడి రైతులకు సకాలంలో అందజేసే విధంగా చూస్తానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు. అమ్మడు మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులపై ఎంతో ఉందన్నారు. అమడగూరు మండలంలో ఏపీఐఐసీ ద్వారా సేకరించిన 1100 ఎకరాల్లో పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడ ఉన్న స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు. అయితే అప్పట్లో భూమి సేకరించినప్పుడు 500 మంది రైతులకు ఇంకా ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదని అర్బన్ ఫైనాన్స్ ఉపాధి కల్పన డైరెక్టర్ కాలే నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు .ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆమడ ఊరు మండలంలోని లోకోజీ పల్లి తుమ్మల, పూలకుంట్లపల్లి పంచాయతీల్లో చాలామంది రైతులు కొన్ని ఏళ్లుగా సాగు చేసుకున్నప్పటికీ వారికి పట్టాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వచ్చే అసైన్మెంట్ కమిటీలో వారికి సాగు పట్టాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసి తీసుకెళ్లి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి పట్టణ మౌలిక వసతుల కల్పన రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ తహసిల్దార్ రామనాథరెడ్డి ఎంపీడీవో మునియప్ప వైద్యాధికారి అపర్ణ హౌసింగ్ ఏఈ రమేష్ ఈవోఆర్డి నసీమా బేగం ఐకెపి ఏపిఎం భారతి ఏపీవో అమరావతి, వ్యవసాయ అధికారి వెంకట్ రమణాచారి హార్టికల్చర్ అధికారి లావణ్య వెటర్నరీ అధికారి ధనుంజయ స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాదు పోస్టర్ ఆవిష్కరణ

**అద్దంకి, ఫిబ్రవరి 4 నవభూమి** అద్దంకి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జిలు తేల శ్రీనివాసరావు, పూనూరి రమేష్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నరేంద్ర మాట్లాడుతూ ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త మందకృష్ణ మాది గారి పిలుపుమేరకు హైదరాబాదు వచ్చి లక్ష డప్పులు వేయి గొంతులు అని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మాదిగ సమాజానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ వచ్చేటప్పుడు ప్రతి ఒక్క ఎంఆర్పిఎస్ కార్యకర్త డప్పు తో పాటు తెల్ల షర్టు నల్ల ప్యాంటు ధరించి రావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఆంటోనీ బుల్లియ అద్దంకి మండల అధ్యక్షులు చక్రవర్తి తో పాటు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగులో వరల్డ్ క్యాన్సర్ డే



**దెందులూరు ఫిబ్రవరి 4 నవభూమి** క్యాన్సర్ డే సందర్భంగా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం క్యాన్సర్ పై అవగాహన కల్పించడం, మరియు క్యాన్సర్ రావడానికి గల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి లివిద్యార్థిని సంజనలి వివరించడం జరిగింది. క్యాన్సర్ రావడానికి కారణాలు శరీరానికి తగిన వ్యాయామం లేకపోవుట, రెడ్ మీట్ తీసుకోవడం ,పొగాకు వంటివి తీసుకోవడం. కాబట్టి ముందుగానే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి. 22 -40 సంవత్సరాల మహిళలు స్కీనింగ్ టెస్ట్ తప్పనిసరిగా చేయించుకోవాలని దెందులూరు విజయ నగేష్ మరియు బిఆర్ నర్సింగ్ కాలేజీ కరెస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. విద్యార్థులు పటంలో చూపిన విధంగా రంగును బట్టి ఏ ఆర్గానికి క్యాన్సర్ వ్యాధి సోకినది అని తెలుసుకోవడం జరుగుతుంది.నివారణ చర్యలు పొగాకుకు దూరంగా ఉండటం ,బరువును అదుపులో ఉంచుకొనుట, మంచి ఆహారం తీసుకోవడం చేయాలి. వీటిని అనుసరించి ప్రజలు జీవనశైలిని మార్చుకుని కొంతవరకు నైనా క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీని కలిసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి04 నవభూమి:** కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే (పిఏసి) సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నూతన బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ పాటిల్ (%శ్రూూ%) ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసీ శుభాకాంక్షలు తెలిపారు.



## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి

**అనంతపురం జనవరి 04 నవభూమి** శ్రీ సత్యసాయి జిల్లా ఓడి చెరువు మండలం వేమారెడ్డి పల్లి కి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త మలక రామచంద్రారెడ్డి అకస్మాత్తుగా మంగళవారం మృతి చెందడంతో ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.రామచంద్రారెడ్డి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి కారణాలను వారి కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. మలక రామచంద్రారెడ్డి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటు అని ఎమ్మెల్యే అభివర్ణించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# క్యాన్సర్ నివారణ స్క్రీనింగ్‌తోనే సాధ్యం



డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి దేవి

**అనంతపురం జనవరి 04 నవభూమి** ప్రస్తుత ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కేవలం స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని డి యం హెఛ్ ఓ డాక్టర్ బి దేవి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా మంగళవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనంతపురంలో మేమున్నామని మీకేం కాదని అను నినాదంతో అవగాహన ర్యాలీనిర్వహించారు.కార్యాలయం నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీనీ కొనసాగించారు.ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ క్యాన్సర్లు వివిధ మార్గాల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ప్రధానంగా రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ , నోటి క్యాన్సర్లు అత్యధికంగా వ్యాపిస్తాయన్నారు. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతాయన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. అసంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన పౌరులందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు, పొగాకు ఉత్పత్తుల, సిగరేటు, బీడీ గుట్కా కైని, జర్ధా వంటి వాడకం వలన నోటి క్యాన్సర్ కు గురి కావద్దని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డి ఐ ఓ ,డా యుగంధర్, ఫ్లోరోసిస్ ఆంజనేయులు , జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, ప్రేమ్, కిషోర్, మౌనిక, శశికల,మెడికల్ ఆఫీసర్స్, స్వస్తి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు , కొలంబియా కన్సార్టియం ఆన్ హెల్త్ కేర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే

# జీవన శైలిలో మార్పు రావాలి



జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి





**బాపట్ల - నవభూమి :** ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవన శైలిలో మార్పు రావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు జరిగాయి. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ వెంకట మురళి జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినదించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు.క్యాన్సర్ ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు అవసరమని కలెక్టర్ చెప్పారు. చెడు వ్యసనాలు మానాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే క్యాన్సర్ వ్యాధిని అరికట్టగలమన్నారు. దశలు దాటితే ప్రాణాంతకమన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై క్యాన్సర్ కు గురి కావద్దని కలెక్టర్ చెప్పారు. నిండు నూరేళ్లు జీవించాలంటే మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉందన్నారు. మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టగలమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, శారీరక శ్రమ ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజలు చైతన్యవంతులై క్యాన్సర్ మహమ్మారిని సమాజం నుంచి పారదోలాలన్నారు. ఎన్నో ప్రమాదకరమైన రోగాలు, వ్యాధులు, వైరస్ లతో మానవజాతి ఇబ్బందులు పడినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. దుర్వ్యసనాలు, మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లు, నిర్లిప్తత, అవగాహన లోపంతో ప్రజలు క్యాన్సర్ కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవనయానంలో మార్పుల కొరకు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వ్యాయామం చేస్తూ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించవచ్చన్నారు. సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి, షుగర్ వ్యాధులనుంచి బయటపడవచ్చన్నారు. నేటి యువత దేశం, సమాజానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. క్యాన్సర్ రాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి, మంచి ఆహారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డి ఆర్ డి ఎ పీడీ పద్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు,ఎన్ సి డి సి.డి. డాక్టర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంతపురం జనవరి 04 నవభూమి** ఆత్మకూరు మండలం వడ్డుపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి మృతి చెందారు . విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మంగళవారం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వెళ్ళి సుబ్బారెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి నేతలు



**ముమ్మిడివరం (నవభూమి)** ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు శివాలయంలో కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఈస్ట్ %ಡ% వెస్ట్ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని చెయ్యేరు పంచాయతీ పరిధిలో ఉన్నా గ్రాడ్యుయేట్ ఓటర్లను వారి ఇంటి వద్దకు వెళ్లి ప్రచారం చేసిన కాట్రేనికోన మండలం ఎన్డీఏకూటమి నాయకులు, కార్యకర్తలు.. ఈ కార్యక్రమంలో డి.సి ఆకాశం శ్రీనివాస్ , ఈస్ట్ %ಡ% వెస్ట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కాట్రేనికోన మండల ఇంచార్జ్ వెంట్రు సుధీర్ , చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల వెంకటేశ్వరరావు గారు, జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ , చెయ్యేరు గ్రామకమిటీ అధ్యక్షులు గిడ్డి చంటి బాబు , జనసేన నాయకులు బి.వి నారాయణస్వామి , బిజెపి నాయకులు సుంకర నాగేశ్వరరావు , చెయ్యేరు నీటి సంఘం అధ్యక్షులు యనమదల బాలాజీ , చెయ్యేరు ఎంపీటీసీ 1 గుత్తుల సూర్య మహాలక్ష్మి శ్రీనివాస్, మోర్త శ్రీనివాస్ వర్మ, నామా వెర్రిబాబు,కడలి వెంకట సత్యనారాయణ గారు, కొంకి శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహా ప్రస్థానం మహా ప్రభంజనం


**బాపట్ల - నవభూమి:** శ్రీశ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్య రంగాన్ని కుదిపివేసిందని తెలుగువారిని కదిలించివేసిందని జిల్లా అదనపు ఎస్పి టిపి విఠలేశ్వర్ అన్నారు.మహాప్రస్థానం 75 వసంతాల సందర్భంగా శ్రీశ్రీ సాహిత్య నిధి వారి ప్రచురించిన జ్వాలాతోరణం పుస్తకాన్ని మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అధ్యక్షత వహించారు.ఆయన పుస్తకా విష్కరణవిష్కరణ చేశారు.విజయవాడ శ్రీశ్రీ సాహిత్య అధినేత, కవి సింగంపల్లి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాలే కత్తులుగా,ఈటెలుగా మారి,బడబాగ్నిని రగులుస్తాయి అన్నారు.పేదవాళ్ల కన్నీళ్లు తుడుస్తాయి అన్నారు.ఎందరికో స్వాంతన కలిగిస్తాయి అన్నారు. అది భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుందన్నారు.అటువంటి మహాప్రస్థానాన్ని నేటి యువత పఠించి,స్ఫూర్తి పొందడం ఎంతైనా అవసరం అన్నారు.సభలో శ్రీశ్రీ జాతీయ పురస్కార గ్రహీత అడుసుమిల్లి మల్లికార్జునను అదనపు ఎస్పి సత్కరించారు.కార్యక్రమంలో ఇంకా చిత్రకారుడు జీవి,ఉపాధ్యాయులు




ఎన్.రామకృష్ణ,అధ్యాపకులు అబ్దుల్ కలాం,గురజాల శ్రీనివాస రావు,ఇక్కుర్తి శ్రీనివాస్,పిన్నిబోయిన శ్రీమన్నారాయణ,మానవత కార్యదర్శి ఎం. ప్రసన్నాంజనేయులు,సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ మోడల్ మెట్రో స్టేషన్

**విజయవాడ - నవభూమి:** బెజవాడ మెట్రోరైల్ ప్రాజెక్టులో ప్రధానమైన మెట్రో స్టేషన్‌ను బహుళ రవాణా విధానం (మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్)కు వీలుగా అభివృద్ధి చేయాలని మెట్రో అధికారులు నిర్ణయించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉండేలా ఇంటర్నేషనల్ సంస్థకే దీని డిజైన్ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. పీఎన్‌బీఎస్ దగ్గర పెనమలూరు సెంటర్ నుంచి బందరు రోడ్డు మీదుగా వచ్చే కారిడార్-2తో పాటు గన్నవరం నుంచి ఎన్‌హెచ్-16 మీదుగా రామవరప్పాడు నుంచి ఏలూరు రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్.. పీఎన్‌బీఎస్‌కు వచ్చే కారిడార్-1, అలాగే భవిష్యత్తులో పీఎన్‌బీఎస్ నుంచి అమరావతిలోని లింగాయపాలెం వరకు కారిడార్-3, జక్కంపూడి నుంచి పీఎన్‌బీఎస్ వరకు కారిడార్-4 కూడా పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ దగ్గరే అనుసంధానమవుతాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పీఎన్‌బీఎస్ దగ్గర మల్టీమోడల్ మెట్రో స్టేషన్‌ను నిర్మించాలని ఏపీఎంఆర్‌సీ అధికారులు భావిస్తున్నారు.మల్టీ మోడల్ అంటే..మెట్రోస్టేషన్‌తో పాటు ఆర్టీసీ బస్సులు, సాధారణ రైళ్లకు కూడా ప్రయాణికులు చేరుకునేలా ప్లాన్ రూపొందించాలన్నది ఏపీఎంఆర్‌సీ అధికారుల ఆలోచన. పీఎన్‌బీఎస్ ఎదుట ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలంతో పాటు పక్కనే రైల్వేట్రాక్స్ అవతల రైల్వే స్థలం కూడా ఉంది. ఇవన్నీ ఉపయోగించుకుంటూ ఎలివేటెడ్ మల్టీమోడల్ మెట్రో స్టేషన్‌ను ఏర్పాటు చేయాలన్నది అధికారుల అభిప్రాయం. దీనివల్ల మెట్రో రైళ్లలో దిగినవారంతా నేరుగా పీఎన్‌బీఎస్‌లోకి, అలాగే రైల్వేస్టేషన్‌కు కూడా చేరుకునే అవకాశం ఉంటుంది. అలాగే, రైల్వేస్టేషన్, బస్టాండ్లకు వచ్చినవారు కూడా మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఈ మల్టీమోడల్ స్టేషన్‌కు సంబంధించి విధాన నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించి డిజైన్లకు శ్రీకారం చుడతారు.కేసరపల్లిలో మెట్రో కోచ్ డిపో ఏర్పాటు మెట్రో రైళ్ల కోచ్ డిపోను కేసరపల్లిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గతంలో కోచ్ డిపోను నిడమానూరులో ఏర్పాటు చేయాలనుకున్నారు. కారిడార్-1 అనేది గన్నవరం నుంచి వస్తుంది కాబట్టి.. కోచ్ డిపోను కూడా దీనికి దగ్గరగా ఉన్న కేసర పల్లిలో ఏర్పాటు చేయాలన్నది మెట్రో అధికారుల ఆలోచన. ఇందుకోసం కేసరపల్లిలో 40 ఎకరాల మేర సేకరించనున్నట్లు తెలుస్తోంది. కేసరపల్లి కోచ్ డిపో నుంచి మెట్రో రైళ్లు గన్నవరం వెళ్లి, అక్కడి నుంచి తిరిగి విజయవాడ వస్తాయి.మెట్రో పాత ప్రతిపాదిత స్టేషన్లలోనే భూ సేకరణ విజయవాడలో మెట్రోరైల్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం కోసం మొత్తం 100 ఎకరాలు అవసరమని ఉమ్మడి కృష్ణా యంత్రాంగాలకు నివేదిక అందింది. దీనికి సంబంధించి ప్రభుత్వానికి కూడా ప్రతిపాదన వెళ్లింది. భూ సేకరణకు అనుమతులు కూడా వచ్చాయి. గతంలో ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ప్రకార మే నిర్ణయించిన స్టేషన్ల దగ్గర భూములను సేకరిస్తారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ సేకరణ జరుపుతారా? లేదా?, పరిహారం వంటి అంశాలపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేదు.రూ.1,000 కోట్లతో నిడమానూరులో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ మెట్రో రైల్ కారిడార్-1లో అంతర్భాగంగా నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ కోసం రూ.1,000 కోట్లతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు అంచనాలు రూపొందించి ఆర్అండ్‌బీ (ఎన్‌హెచ్) విభాగానికి ప్రతిపాదనలు పంపారు. ఇది ప్రభుత్వం దృష్టికి వెళ్లాక అంతిమంగా జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) కు చేరుతుంది. నిడమానూరు జంక్షన్ నుంచి మహానాడు జంక్షన్ వరకు ఆరు వరసల 7 కిలోమీటర్ల మెగా ఫ్లై ఓవర్ మంజూరైన నేపథ్యంలో మెట్రో కారిడార్‌కు అడ్డుగా కాకూడదని నిర్ణయించారు. నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్‌రోడ్డు వరకు 4 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు.



# ఆంజనేయస్వామి స్వామి అండ- కొండంత బలం

### అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

### రాతిగుండును ఎత్తి పాదయాత్ర కొనసాగించిన గంగరాజుస్వామి

### గంగరాజుస్వామికి అడుగడుగునా నీరాజనం పలికిన భక్తులు





**కౌతాళం, ఫిబ్రవరి04 నవభూమి** ఆంజనేయస్వామి భక్తుడు, శ్రీ ముత్యాలమ్మవ్వ ఆలయ ప్రధాన పూజారి అయిన ముత్యాల గంగరాజుస్వామి ఆంజనేయస్వామి వేషం వేసి తన భక్తిని మరోసారి చాటుకున్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 1వ తేదీ శనివారం రోజున శ్రీ ముత్యాలమ్మవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతపురంకు బయలుదేరారు. అక్కడ తపోవనం సర్కిల్ లో ఆంజనేయస్వామి వేషం వేసి, గదతో, భుజంపై రాతి గుండును మోసుకుని భక్తుల నడుమ పురవీధులగుండా పాదయాత్ర చేపట్టారు. పట్టణంలో ఆంజనేయస్వామి, సీతారాముల, ఈశ్వర తదితర దేవాలయాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. అడుగడుగునా భక్తులు ముత్యాల గంగరాజుస్వామికి నీరాజనం పలికారు. గంగరాజుస్వామి మోసిన రాతిగుండును తాకి భక్తులు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ తనకు ఆంజనేయస్వామి అంటే ఎంతో భక్తి అని, ప్రతియేటా ఆంజనేయస్వామి వేషం ధరించి పాదయాత్ర చేపడతానని చెప్పారు. ఆంజనేయస్వామి వారిని కొలిస్తే శని దోషాలు తొలగుతాయని, ధైర్యం, విజయం సిద్ధిస్తాయని ఆయన చెప్పారు. ప్రతిఒక్కరూ కసాపురం శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ ముత్యాలమ్మవ్వ ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఆంజనేయస్వామి స్వామి అండ కొండంత బలమని తెలిపారు.



# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వర విగ్రహ ప్రతిష్టాపన పూజలు



**కోసిగి ఫిబ్రవరి4(నవభూమి)** మండల కేంద్రం కోసిగిలో ఆర్యవైశ్య కుల బాంధవుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర విగ్రహ ప్రతిష్టాపన పూజలు ప్రారంభమయ్యాయి. రెండవ రోజున ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులుఇల్లూరి శ్రీనివాస్ శెట్టి,ఉపాధ్యక్షులు ఇల్లూరి ఆదినారాయణ శెట్టి ఆధ్వర్యంలో వేద పండితులు బాలాజీ శర్మ నేతృత్వంలో విశేష పూజలు చేపట్టారు. మంగళవారం రెండవ రోజున ఆలయంలో హెూమాలు, చండీయాగం జపాలు చేపట్టారు. నేడు, రేపు విశేష పూజలు చేసి ఈనెల 7వ తేదీశు క్రవారంనాడు శ్రీ వాసవి మాత విగ్రహ ప్రతిష్టాపన చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతిష్టాపనకు మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు, బెంగళూరు వాసవి మఠం పీఠాధిపతులు సచ్చిదానంద మహా స్వామీజీమరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమాత్యులు టిజి భారత్ మరియు ఆయన సతీమణి టిజి శిల్ప లతోపాటు పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులకు హాజరుకానున్నారు. భక్తులు అత్యధిక తరలివచ్చి పూజ పాల్గొని అమ్మా వారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ పెద్దలు కోరారు.


# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

### వైయస్సార్సీపి మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద ఆచారి

### బారసాల కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి మండల అధ్యక్షులు



**కౌతాళం, ఫిబ్రవరి04నవభూమి :** మండలంలోని అగసల దీన్ని గ్రామంలో వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు పెద్ద బసవన్న గౌడ్ మనవడు బారసాల మరియు నామకరణం కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద ఆచారి పాల్గొన్నారు. ఈ మేరకు నాయకులు శ్రీకాంత్ గౌడ్ , ఉదయ గౌడ్ , మల్లికార్జున తదితరులు వైయస్సార్సీపి మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద ఆచారిని పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నాయకుడి మనవడి బారసాల, నామకరణం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన ఒకేషనల్ జూనియర్ కాలేజ్ అసోసియేషన్ సభ్యులు



**అమలాపురం నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని ఆయన స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ వోకేషనల్ జూనియర్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి శాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతు బాలరాజు, ట్రెజరర్ ఎం. నాగేంద్ర ప్రసాద్, రాజమహేంద్రవరం జిల్లా అధ్యక్షులు పి. సంజీవరావు, వెస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షులు గురు నాయుడు ,నర్సాపురం కె.సుమన్, మరియు సారధి తదితర అసోసియేషన్ సభ్యులు కలిసి కళాశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను పటిష్టపరచడమే కాకుండా ఒకేషనల్ కళాశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన అకాడమిక్ క్యాలెండర్ ను మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# ఎంఆర్ పెదబాబు సహకారంతో నిర్మించిన అచ్చమ్మ పేరంటాలమ్మ ఆలయంలో..

### కళా వేదిక నిర్మాణం ప్రారంభించిన దాతలు

### మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు

**దెందులూరు.ఫిబ్రవరి 4 నవభూమి** మండలంలోని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయం ఆవరణలో ఏలూరు కు చెందిన ఎస్ ఎం ఆర్ సంస్థల అధినేత. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు అందించిన రూ 5 లక్షల రూపాయల విరాళంతో నిర్మించిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో పెద్ద గా నూతన కళా వేదిక నిర్మాణం పూర్తి అయింది. దీంతో ఏలూరు నగర్ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు మంగళవారం గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో కళావేదికను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళావేదిక నిర్మాణానికి సహకారం అందించిన ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు





# ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

## కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి



**కౌతాళం, ఫిబ్రవరి04నవభూమి :**మండలకేంద్రమైన కౌతాళంలోని కామవరం వెళ్ళే రహదారిలో వెలసిన శ్రీ రామక్కమ్మ – మావ్వ దేవి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వైసీపీ మండల అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి, గ్రామ నాయకులు పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ పెద్దలు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన జరపడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీసులు అందరికి కలగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల దినకర్ , వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య,మాజీ సర్పంచ్ అవతారం,నాయకులు ఉమాపతి, చిన్నా హుసేనీ, పూజారి లింగన్న, సమ్మద్ బాషా, రామకృష్ణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

**మాడుగుల ఫిబ్రవరి 4 నవభూమి** : మండలంలో ముకుంద పురం గ్రామంలో వెంచేసియున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్ధ మహోత్సవాన్ని రథసప్తమి పురస్కరించుకొని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కర్రి వరాహలరాజు పర్యవేక్షణ లో గ్రామ పెద్దలు మరియు ప్రజలు సహాయ సహకారాలతో ఈ తీర్ధ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయం లో ప్రత్యేక పూజలు అభిషేకల తో పాటు ముగ్గులు పోటీలు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి పలు కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అనేక మంది భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకునీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# మోద కొండమ్మ అమ్మవారి అభివృద్ధి కొరకు 20 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల ఫిబ్రవరి 4 నవభూమి** మాడుగుల:మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి అనకాపల్లి గ్రామానికి చెందిన భక్తులు 20 వేల రూపాయలను మంగళవారం అందజేశారు. అనకాపల్లి గ్రామానికి చెందిన శానాపతి మోది నాయుడు కుమారుడు శానాపతి కొండలరావు రమణమ్మ దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి 20 వేల రూపాయలను అమ్మవారి అభివృద్ధి నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు ముమ్మిన రమణ బాబు గెంజి రాజేష్ కుమార్ అప్పాన నాయుడు ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘం అసిస్టెంట్లకు లోకోస్ యాప్‌పై సమావేశం



**బాపట్ల–నవభూమి:** బాపట్ల క్లస్టర్ పరిధిలోని బాపట్ల,కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలోని గ్రామ సంఘం అసిస్టెంట్లకు లోకోస్ యాప్ గురించి బాపట్ల మండల మహిళా సమైక్య స్త్రీ శక్తి భవనంలో ఏరియా కో–ఆర్డినేటర్ సుబ్బారావు ట్రైనింగ్ కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలి వివరాలు ప్రతి సంఘం లావాదేవీలు నేటి నుంచి జాతీయ పోర్టల్ అయిన లోకోస్ యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కోటేశ్వరరావు,రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ ఎన్.అనురాధ,జి.ఈశ్వరి గ్రామ సంఘ అసిస్టెంట్లు అడిగినటువంటి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రతిది జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐబిడిపియం కె.రవికుమార్,ఏపీఎంలు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కె.సంతోష్ కుమార్,డి.సురేష్,సీసీలు,మూడు మండలాల గ్రామ సంఘం అసిస్టెంట్లు తదితరుల పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయితీ సర్పంచ్‌కు సత్కారం

**మాడుగుల ఫిబ్రవరి 4 నవభూమి** : మండలం లోని ఉత్తమ పంచాయితీ గా జాతీయ అవార్డు అందుకున్న వీరవల్లి పంచాయితీ సర్పంచ్ ఎలాగాడ కామాలక్ష్మి ఈశ్వరరావు దంపతులను మంగళవారం మాడుగుల మానస సంస్థ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వి.పరమేశ్వర రావు సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను 90 శాతం పథకాలు అమలు చేయడం ఎంతో ఆనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మానస సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాగిత సుధీర్‌బాబుకు పితృవియోగం



**బాపట్ల – నవభూమి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు (ఏజయ్య) తండ్రి కాగిత ఆదాం అనారోగ్యంతో మంగళవారం గుంటూరులో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదాం మృతిపట్ల బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి వైసీపీ ఆయా విభాగాల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, అధికారులు ఆదాం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదాం అంత్యక్రియులు బుధవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని వెంగళవిహార్‌లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా దొండా చంద్రన్న దొర తీర్థ మహోత్సవం







**మాడుగుల ఫిబ్రవరి 4 నవభూమి:** మండలం వీరవల్లి అగ్రహారంలో మంగళవారం తొలి సమితి అధ్యక్షులు శ్రీ దొండా చంద్రన్న దొర తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మాడుగుల మాజీ సర్పంచ్ దంగేటి సూర్యా రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా చంద్రన్న దొర విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలి సమితి అధ్యక్షులుగా దొండ చంద్రన్న దొర ఎనలేని సేవలు అందించారనీ అన్నారు. ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని అప్పలరాజు కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.